డిమాండ్ల సాధన కోసం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల 48 గంటల నిరసన

హైదరాబాద్ బ్యూరో : డిమాండ్ల సాధన కోసం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సోమవారం ఉదయం నుండి రాష్ట్రవ్యాప్తంగా 48 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ ఆటిట్లోని దూర సంచార్ భవన్ వద్ద ఆందోళన నిర్వహించారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.మోహన్ రెడ్డి, జె.సంపత్‌రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్.తారానాథ్, ఉపాధ్యక్షుడు జి.బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి వై.బాలరాజు, నాయకులు పి.శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దీక్షలు మంగళవారం కూడా కొనసాగనున్నాయి.

ప్రధాన డిమాండ్లు

కంపెనీ నష్టాలతో నిమిత్తం లేకుండా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరికీ బోనస్ చెల్లించాలి. నాన్ ఎగ్జిక్యూటివ్‌ల పదోన్నతుల విధానంలో యూనియన్ ప్రతిపాదించిన మార్పులను వెంటనే అమలు చేయాలి. ఎస్...12 వేతన స్కేలును 1.1.07 నుండి అమలు చేయాలి. నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు కొత్త హోదాలను వెంటనే అమలు చేయాలి. టెన్ ప్లస్ టూ విద్యార్హత లేని ఉద్యోగులకు ప్రీక్వాలిఫైయింగ్ టిటిఏ పరీక్ష నిర్వహించాలి. విద్యార్హతతో సంబంధం లేకుండా ఆర్ఎమ్‌లందరికీ టిఎం పరీక్ష నిర్వహించాలి. కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలి. వీటిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాయితీ కల్పించాలి. మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవును అమలు చేయాలి. -నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరికీ మొబైల్ హ్యాండ్‌సెట్లు ఇవ్వాలి.

నందనవనానికి తీగలగూడ

ప్రజాశక్తి - సైదాబాద్

సైదాబాద్ పరిధిలోని ముసారాంబాగ్ డివిజన్‌లో గల తీగల బస్తీని నందనవనానికి తరలించడానికి రంగం సిద్ధమైంది. బస్తీని తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్న కారణంగా సోమవారం హైదరాబాద్ ఆర్డీవో హరీష్, మలకపేట ఎమ్మెల్యే బలాల, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు తీగలగూడ బస్తీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మురికి కాల్వల పక్కన బస్తీ ఉండటంతో రెగ్యులైజేషన్ చేయడానికి వీలు లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా వేరే చోట మ్యా ఇళ్ళు ఏర్పాటు చేసి బస్తీ వాసులను అక్కడి నుండి తరలించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. నందనవనంలో ప్రభుత్వం నిర్మించిన 172 ఇళ్లలోకి బస్తీ వాసులను తరలించటంలో

తరలించేందుకు రంగ

భాగంగా సోమవారం బస్తీ ప్రజల తీసుకున్నారు. దీనికి 75 శాత వాసులు వెళ్లడానికి ఆంగీకరించార ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు నందనవనానికి నాలుగు కిలోమీట ఉన్న స్థలంలోకి బస్తీవాసులను చేతులు దులుపుకుంటోందని, మౌలిక వసతులు, బస్సు కల్పించాక ఇక్కడి నుండి బాగుంటుందని ఆర్డీవోకు సూచిం

మాట్లాడుతున్న ఆర్డీవో

నీటి ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి - మల్లాపూర్

కాలనీ సంక్షేమ సంఘాలు

పెంచిన నీటి ఛార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని కాప్రానర్సిల్ పరిధిలోని మల్లాపూర్ డివిజన్‌లో గల కాలనీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలను పెంచడంతో కుటుంబపోషణ కష్టంగా మారిన ఈ తరుణంలో తాగేనీటికి సైతం ఛార్జీలను పెంచడాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వాటర్ వర్క్స్ అధికారులు సామాన్య ప్రజల నుండి 132 రూపాయలు వసూలు చేస్తుండగా, ప్రస్తుతం నీటి ఛార్జీలు పెంచడంతో 250 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, వెంటనే ప్రతిపాదనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ సంక్షేమ సంఘాల ఐక్యంగా నీటిఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేస్తున్నామని చెప్పారు. డిసెంబర్ 1 నుండి నీటిఛార్జీల పెంపుదలను విరమించుకోవాలని లేదంటే కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయాలను స్తంభింపచేస్తామని హెచ్చరించారు.

ఇప్పటికే కమర్షియల్ ఆస్తి పన్నులు పెంచారని, దీనికితోడు నీటిఛార్జీలు పెరగడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులెదుర్కొంటున్నారని పాకా కనీవినర్ వెంకటచారి, కృష్ణనగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు, ఏరియా కమిటీ సభ్యులు ఆదిరెడ్డి, మంగాపురం కాలనీ నాయకులు నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్‌నగర్ కాలనీ నాయకులు బాసిత్, ముత్యంరెడ్డి, జైహింద్ ఆరోపించారు.

ఆర్టీసీ 'ఆకర్ష్' ప్రాజెక్టు

హైదరాబాద్ బ్యూరో :

ప్రయాణికులను ఆకర్షించడానికి ఆర్టీసి ఆకర్ష ప్రాజెక్టు ప్రారంభించింది. సాధ్యమైనంత తక్కువ సమయంలో గమ్యాన్ని చేర్చు విధంగా డ్రైవర్లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసింది. సోమవారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం కొన్ని సూచనలను పాటించనున్నట్లు తెలిపింది. బస్సు ఆగే స్టేజిల తగ్గించడం, వేగాన్ని పెంచడం, బైపాస్ రైడర్లుగా బస్సులను మార్చడం, గుర్తింపులేని దాబాల్లో బస్సులను ఆపవద్దనే విధానాలను పాటించనున్నట్లు తెలిపింది.

హోంమంత్రిని కలిసిన 46 మంది కొత్త డి

ప్రజాశక్తి-హైదరాబాద్‌బ్యూరో

శిక్షణ పూర్తిచేసుకున్న డిఎస్పీలు సచివాలయంలో హోంమంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిశారు. అదనపు డిజి శేతీదీప్‌కౌర్ మీనన్ ఈ డిఎస్పీలను మంత్రికి పరిచయం చేశారు. వారితో చాదాపు అరగంట సేపు ముచ్చటించిన హోంమంత్రి విధుల్లోకి చేరాక ఎలా మెలగాలనే విషయంపై క్లాస్ తీసుకున్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న 46 మందిలో 24 మంది మహిళా డిఎస్పీలు ఉండడం విశేషం, విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న వీరంతా త్వరలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బాధ్యతలు చే క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి దిశానిర్దేశం చేశారు. అరికట్టడమే ప్రధాన కర్తవ్య నిర్వహించాలని ఆదేశించారు. చ ప్రజా సంక్షేమమే పరమావధిగా వారికి సూచించారు. కొత్తగా డిఎస్పీలలో న్యాయవాదులు, వైద్యులు ఉండడం మరో విశేషం, మహిళలు డిఎస్పీలుగా విధుల్లో చే ఇదే ప్రథమమని ఉ వ్యాఖ్యానించారు.

కొత్తగా నియమితులైన డిఎస్పీలు

- ఎ.రాజేంద్రప్రసాద్
- ఎ.రాజేంద్రరెడ్డి
- ఎ.రాజేష్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్
- ఎ.రాజేష్‌కుమార్

డిసెంబర్ 2న ఎల్ఆర్ ఈశ్వరికి
స్వర్ణకంకణం బహుకరణ

చిక్కడపల్లి : లవ్, రొమాన్స్‌లతో మత్తెక్కించే పాటలు పాడిన నేపథ్యగాయని ఎల్ఆర్ ఈశ్వరిని డిసెంబర్ 2న స్వర్ణకంకణంతో సత్కరిస్తున్నట్లు రాగగాజి సాంస్కృతిక సంస్థ కార్యదర్శి ఎంవిసుబ్బలక్ష్మి సోమవారం తెలిపారు. ఘంటసాలతో కలిసి వందల పాటలు ఆమె పాడారన్నారు.

ఖాళీ స్థలాలు కబ్జా కాకుండా..
ప్రహరీలను వెంటనే నిర్మించండి

ప్రజాశక్తి - కాప్రా

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

ఖాళీ స్థలాలు కబ్జా కాకుండా వెంటనే ప్రహరీలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం యాప్రాల్ డివిజన్ పరిధిలోని కందిగూడలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిగూడ కమ్యూనిటీ హాల్ వద్ద ప్రహరీని వెంటనే నిర్మించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. కందిగూడలో అసంపూర్తిగా నిలిచిపోయిన టిటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

యాప్రాల్ డివిజన్ పరిధిలోని ఖాళీ స్థలాలను వెంటనే గుర్తించి ప్రహరీలను నిర్మించాలని అందుకు కోసం ప్రత్యేక నిధులను కూడా మంజూరు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రసన్నకుమారి, డిసి ఉపేందర్‌రెడ్డి, ఇఇ వినోద్, ఎఇ.సుభాకర్, పాల్గొన్నారు.

బోర్డు సిఇఓను సన్మానిస్తున్న స్థానికులు

సిసి రోడ్డు పనులు ప్రారంభం

మారేడ్‌పల్లి : కంటోన్మెంట్ 7వ వార్డులోని పిట్టల బస్తీలో 5.38 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన రోడ్డు పనులను సోమవారం నాడు స్థానిక బోర్డు సభ్యుడు శ్యామ్ కుమార్ ప్రారంభించారు. అంతకుముందు ఆయన బోర్డు సిఇఓ బాలకృష్ణతో కలిసి బస్తీలోని సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సమస్య భూగర్భజల సమస్య పరిష్కరిస్తున్నామని చెప్పారు. అంతకు ముందు బోర్డు సభ్యుడు శ్యామ్‌కుమార్ సిఇఓను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, భాషా, ఆశోక్, వెంకటే, రవి, సుభాకర్, దుర్గేష్ పాల్గొన్నారు.

10 నుండి 'ఆట' వేడుక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

11న 5కె ర

ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే 'ఆట' వేడుకలు డిసెంబర్ 10 నుండి ఇక్కడ నిర్వహించనున్నట్లు అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఆట) అధ్యక్షులు మాధవరం కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 11న నెక్లెస్ రోడ్ నుండి 5కె రన్ హోంమంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.10న కరీంనగర్ జిల్లా కాల్వశ్రీరాంపూర్‌లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు, గంగారంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఆందజేత, 12న కృష్ణాజిల్లా మైలవరంలో రైతు సదస్సు, స్కాలర్‌షిప్‌లు, పింఛన్‌లు అందజేసే కార్యక్రమాల్లో మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గల్లా అరుణ, రాంరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆ తరువాత హైద నుండి 14తేదీల్లో శివారు ప్రాం క్యాంప్, 15న విద్య, వాణిజ్య విడాకుల సమస్యల పరిష్కారం అంశాలపై నిర్వహించే సదస్ పొన్నాల లక్ష్మయ్య, అమెరికన్ జనరల్ కేథరిన్ ధనానీ తెలిపారు. అనంతరం ర సాంస్కృతిక కార్యక్రమాలతో ముగింపు సభ నిర్వహించను తెలిపారు.

మహిళలకు విద్యతోనే ఉన్నత స్థితి

ప్రజాశక్తి - చిక్కడపల్లి

ఈద్దుగంటి పద్మజారాణి సత్కారంలో వక్తలు

స్త్రీలు విద్య నేర్చుకోవటం వల్ల సమాజంలో గుర్తింపు, ఉన్నతస్థానం లభిస్తాయని ప్రముఖులు ఉద్ఘాటించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని కొనిలయం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఈద్దుగంటి పద్మజారాణి ఇండియా బుక్ రూఫ్ రికార్డ్స్, గ్లోబల్ వరల్డ్ రికార్డులో నమోదైన సందర్భంగా అభినందన సత్కారం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జర్నలిస్ట్ డాక్టర్ పాతుకూచి పాంబశివరావు మాట్లాడుతూ వివిధ శాస్త్రాలలో 17 డిగ్రీలు సంపాదించిన పద్మజారాణి బహు రం గాలలో ప్రతిభావంతురాలన్నారు. ఆమెకు మరిన్ని ప్రభుత్వపురస్కారాలు రావాలని ఆకాంక్షించారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ రచయిత్రిగా, వక్తగా పద్మజారాణి విశేష ప్రతిభావంతురాలన్నారు. ఈ సందర్భంగా పద్మజారాణికి విద్యాపూర్ణిమ ఆవార్డును అతిథులు బహుకరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బి.కృష్ణ, కళాకారుడు నాగేశ్వరరావు, పరిశ్రామికవేత్త సోమయ్య పాల్గొన్నారు.

పద్మజారాణిని సత్కరిస్తున్న పాంబశివరావు

నేడు ఎన్నిరంగా
ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలు

రాజేంద్రనగర్ : నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్జిరంగ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరావు సోమవారం తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 2300 ఓటర్లకు 29 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇందులో 9 పదవుల కోసం 22మంది పోటీపడుతున్నారని తెలిపారు. డిసెంబర్ ఒకటిన కౌంటింగ్ జరుగుతుందని ప్రకటించారు.

రోడ్డు పనులు ప్రారంభించిన విద

ప్రజాశక్తి - కంటోన్మెంట్

బోయిన్‌పల్లి 1వ వార్డులోని పెన్షన్ లైనులో 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను సోమవారం నాడు స్థానిక బోర్డు సభ్యురాలు విద్యావతి ప్రారంభించారు. అంతకుముందు బస్తీలో పాదయాత్ర చేశారు. అనంతరం రోడ్డు విస్తరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంచలంచలగా రోడ్డును ఆధునీకరిస్తామని తెలిపారు. త బోర్డు సిఇఓ బాలకృష్ణ, మాజీ ప్రతాప్ పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యురాలు విద్యావతి, అధికారులు